క్లుప్తంగా

నాణ్యత లేని ఉత్పత్తులపై ఫిర్యాదు చేయాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డా.శ్రీనివాస్ యాదవ్

వేములవాడరూరల్: నాణ్యత లేని ఉత్పత్తులను గుర్తించి ప్రతిఒక్కరూ నిర్భయంగా ఫిర్యాదు చేయాలని డా.సీహెచ్. శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శాత్రాజుపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులు ఎలా చేయాలి, నాణ్యమైన ఉత్పత్తులను ఎలా గుర్తించాలో వివరించారు. ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.సుమలత, ఏసీవో నిర్మల, సాంస్కృతిక కమిటీ కోఆర్డినేటర్ సంధ్యారాణి, అధ్యాపకులు సంగీత, సంధ్యారాణి పాల్గొన్నారు.

గూడూరు విద్యార్థికి రూ.35 లక్షల ప్యాకేజీ



విశాల్

ముస్తాబాద్: సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉద్యోగాలు లభించక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఓ విద్యార్థి ఏడాదికి రూ.35 లక్షల ప్యాకేజీని దక్కించుకున్నాడు. మండలంలోని గూడూరు చెందిన చీటి విశాల్‌రావు నీట్ ఆప్ అనే మల్టీనేషనల్ కంపెనీకి రూ.35లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యాడు. విశాల్‌రావు బెంగళూర్ ట్రిపుల్‌ఐటీలో ఇటీవల సీఎస్‌ఈని పూర్తి చేసుకొగా, క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో భారీ ప్యాకేజీని దక్కించుకున్నాడు. విశాల్ తండ్రి నర్సింగరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చందుర్తి: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి మండలకేంద్రంలోని పెరుక కమ్యూనిటీ సంఘం తరపున రూ.50,016 వేలను సంఘం సభ్యులు శనివారం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వీరితో పాటు మున్నూరు కాపు సంఘం సభ్యులు రూ.15వేలను అందించారు.

ఆశాకార్యకర్తల నిరసన



నిరసన తెలుపుతున్న ఆశాకార్యకర్తలు

వేములవాడఅర్బన్: జగిత్యాల జిల్లాలో ఆశావర్కర్‌పై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ వేములవాడ అర్బన్ హెల్త్ సెంటర్ ముందు ఆశావర్కర్లు విధులను బహిష్కరించి శనివారం నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ ఆశవర్కర్లు మల్లీశ్వరి, పుష్పలత, ఉమా, వైష్ణవి, లత, దేవి, సరిత, కవిత తదితరులున్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

ఎల్లారెడ్డిపేట: రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వం పేద, మధ్యతరగతి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని, జిల్లాకు ఒక రెడ్డి గురుకులం విద్యాలయాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి కోరారు. మండలంలోని నారాయణపూర్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం కృష్ణారెడ్డితోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు గుల్లపల్లి నర్సింహారెడ్డిని సన్మానించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో రెడ్డి సంఘం భవనాలకు నిధులు కేటాయించాలని కోరారు. సంఘం అధ్యక్షుడు మోతె మధుసూధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోగూరి ప్రభాకర్‌రెడ్డి, నిమ్మ బుచ్చిరెడ్డి, కోశాధికారి పర్శరాంరెడ్డి, వంగల రాజు, యూత్ అధ్యక్షుడు నిమ్మ మహేందర్‌రెడ్డి, సంఘంసభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి బుక్స్ అందజేత

వీర్నపల్లి: వీర్నపల్లి మండలకేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం బీఎస్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి బుక్స్‌ను శనివారం అందజేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, ఎంపీడీవో వాజిద్, సెస్ డైరెక్టర్ మల్లేశం యాదవ్, ఏఎంసీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.





ఆకట్టుకుంటున్న అక్వేరియంలు



- నట్టింట్లో కనువిందు
- పట్టణంలో విరివిగా విక్రయాలు
- వెరైటీ డిజైన్లలో లభ్యం

సిరిసిల్లటౌన్: నట్టింట్లో అక్వేరియం అందాలు ఆకట్టుకుంటున్నాయి. నీటి గాజు పెట్టెల్లో హొయలొలుకుతూ..మానసిక ప్రశాంతత కోరుకునే వారికి అందమైన అక్వేరియంలు మార్కెట్లో కనువిందు చేస్తున్నాయి. నట్టింట్లో అందమైన అక్వేరియంలపై సండే స్పెషల్ కథనం..

సండే స్పెషల్

అందమైన చేపపిల్లలు

యాంత్రిక జీవన విధానంలో ప్రజలు మానసిక ప్రశాంతత కోసం పరితపిస్తున్నారు. ఆహ్లాదం..ఆనందం కరువైన తరుణంలో ఆటవిడుపు, మానసిక ప్రశాంతత కోరుకుంటున్నారు. ఈక్రమంలోనే తమ ఇళ్లలో అక్వేరియంలు ఉండాలని భావిస్తున్నారు. అందమైన భవంతుల్లో గాజు పెట్టెల్లో అందంగా.. విన్యాసాలు చేస్తున్న చేపలతో అక్వేరియంలు పెట్టుకుంటున్నారు. ఇంట్లోకి రాగానే ప్రశాంతతను కోరుకునే వారికి అక్వేరియంలో మంచి ప్రశాంతతను ఇస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఇక వెరైటీ డిజైన్లలో లభిస్తున్న అక్వేరియంలను ప్రజలు కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. నట్టింట్లో ఉండే అక్వేరియంలో అందమైన చేపపిల్లలు.. విన్యాసాలు చేస్తూ..ఆకట్టుకుంటున్నాయి. అందమైన డిజైన్లలో గాజుతో తయారైన అక్వేరియంలు హాల్, లివింగ్ రూం ప్రాంతాల్లో వినియోగిస్తున్నారు. వీటి నిర్వహణ కూడా సులువే కావడంతో వినియోగదారులు వీటిని ఇంటిలో అలంకరణ వస్తువుల్లా వాడుతున్నారు. కొన్ని రకాల చేపలకు సాధారణ బోరు నీరు అవసరం ఉండగా..మరి కొన్ని చేపలు మాత్రం మినరల్ వాటర్‌లో ఉంటాయి. చేపల రకాలను బట్టి అక్వేరియంలో నీటిని నింపుకోవచ్చు.

వందలాది రకాల్లో..

అక్వేరియంలో అందంగా కనిపించే చేపలు వందలాది రకాల్లో అందుబాటులో ఉన్నాయి. పట్టణంలోని పెద్దబజార్, మార్కెట్, లేబర్అడ్డా తదితర ప్రాంతాల్లోని అక్వేరియం షాపుల్లో ఇవి లభ్యమవుతాయి. వీటిలో గోల్డ్‌ఫిష్, టైగర్‌షార్క్, ఏంజిల్, మౌళి, వరాణాగోల్డ్, రోజీబార్, టైగర్‌బార్, గపిన్స్, ఎస్‌కే గోల్డ్, చాక్లెట్ మౌలి, ప్యారట్‌ఫిష్, శివరాం, ఫైటర్ ఫిష్, సిల్వర్ షార్క్, చక్కెర క్యాట్, రఫ్పీస్, వాస్తు ఫిష్, తదితర రకాల చేప పిల్లలున్నాయి. ఇవి రూ.5 మొదలుకొని రూ.500 వరకు ధరలు పలుకుతున్నాయి. అక్వేరియంలో ఉండే చేపలకు ఫుడ్‌ను కూడా అమ్ముతున్నారు.

నిర్వహణ ఈజీనే..

అక్వేరియం నిర్వహణ చాలు సులువు కావడంతో ప్రజలు వీటిని ఇంట్లో ఉంచుకునేందుకు ఇష్టపడుతున్నారు. పట్టణంలో లోకల్‌మేడ్, ఇంపోర్టెడ్ మోడల్స్‌ను వ్యాపారులు విక్రయిస్తున్నారు. వీటిలో ఇంపోర్టెడ్ రకాలు రూ. 2వేలు మొదలుకుని రూ.50 వరకు, లోకల్‌మేడ్ రూ.200 మొదలుకుని రూ. 5,000 వరకు ధరలు పలుకుతున్నాయి. తక్కువ చౌక ధరల్లోనూ అందమైన చేపలు లభ్యమవుతున్నాయి. చెన్నై, కలకత్తా, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పలువురు నిరుద్యోగులు కోర్టు, పాత బస్టాండు, గోపాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఓపెన్ మార్కెటింగ్ చేస్తూ..ఉపాధి పొందుతున్నారు. అక్వేరియంలో వినియోగించే ఆక్సిజన్ మోటర్, రంగురాళ్లు, లైట్లు, టాయ్స్ తదితరాలను విక్రయిస్తున్నారు. అక్వేరియంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు తగ్గట్లుగా వ్యాపారులు వీటిని హైదరాబాద్ నుంచి తీసుకొచ్చి విక్రయాలు సాగిస్తున్నారు.

ఆర్డర్లు వస్తున్నాయి



కొత్తగా ఇళ్లు నిర్మించుకున్నవారు అక్వేరియంలు కోరుతున్నారు. వాస్తు చేపలు, తమకు నచ్చిన అందమైన చేపలతో అక్వేరియంలు కావాలని ఆర్డర్లు వస్తున్నాయి. మావద్ద రూ.150 నుంచి మొదలుకొని రూ.6వేల వరకు అక్వేరియంలు విక్రయిస్తున్నాం. ఇంకా భారీవి కావాలంటే ఆర్డర్‌పై తెప్పిస్తున్నాం. చేపల ఫుడ్ రూ.10 నుంచి రూ. 200 వరకు ఉంటుంది.

– వెంగల లత, అక్వేరియం దుకాణ నిర్వాహకురాలు

మానసిక ప్రశాంతత



అక్వేరియం ఇంట్లో ఉంచుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఇంట్లో అక్వేరియం నిర్వహణ చాలా సులువే. ఒక్కసారి ఫుడ్ ప్యాకెట్ తెచ్చామంటే నెలకు సరిపోతుంది. దీని ఖరీదు కూడా తక్కువే. ఎప్పుడైనా..ఊరికి వెళ్లాల్సి వస్తే..చేపలు తినే టాబ్లెట్ వేస్తాం. అది పదిహేను రోజుల వరకు సరిపోతుంది.

– బక్కి కవిత, లేడీస్ టైలర్, సిరిసిల్ల

కేంద్రమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



సమావేశమైన బీజేపీ శ్రేణులు

వేములవాడ: పట్టణంలో ఆదివారం జరిగే కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ కోరారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమావేశంలో వివేక్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, పిన్నింటి హన్మండ్లు, మనోజ్, కృష్ణ, సాయి, యశ్వంత్, మోక్షిత్, కిరణ్, బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేత



ఎస్పీ మహేశ్ బి. గీతేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహేశ్ బి గీతేను శనివారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడుర మర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష



ఇల్లంతకుంట: దీక్షలో పాల్గొన్న నాయకులు

చందుర్తి: మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ నిరసన దీక్షను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్ సందర్శించారు. వర్గీకరణ చట్టం చేసేంత వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు విడుదల చేయవద్దని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు తర్రె శంకరయ్య, ఉపాధ్యక్షుడు లింగంపల్లి ఆరుణ్, దుమ్ము రమేశ్, ప్రచార కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, నాయకులు ఆశయ్య, రాజదాస్, మల్యాల శంకర్, అక్కనపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ఎస్సీ వర్గీకరణను అమలుచేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం మూడోరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మందరాజు, రాగటి దేవదాస్, కాసుపాక రాములు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల నియామకాల ప్రక్రియ చేపడుతామని తెలిపిన ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను మాలలకు కట్టబెట్టడం సరికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, మండల అధ్యక్షులు సోమారపు శరవింద్ అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. నాయకులు దేవయ్య, నర్సయ్య, నర్సయ్య, రాజయ్య, కనకరాజు, లక్ష్మణ్, సుధాకర్, అంజయ్య, తదితరతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల: పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ×సెస్¥ ఏఈ సుష్మా శనివారం తెలిపారు. పట్టణంలోని 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. సాయినగర్, ఇందిరానగర్, గోపాల్‌నగర్, బీవైనగర్, గణేశ్‌నగర్, శివనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

సంక్షిప్త వార్తలు

- **డీటీఎఫ్ కార్యవర్గం**

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం డీటీఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తూముకుంట నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే స్వామి రెడ్డి, కే హరిప్రసాద్, కే సునిత, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల రమేశ్, కార్యదర్శులుగా రమేశ్, ఎస్ మధు, డి మధు,లు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కే కష్టారెడ్డి, బి సురేశ్, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్ రామేశ్వర్ రెడ్డి, వి అశోక్ రెడ్డి, కే కష్టారెడ్డి, స్వప్న, ఎం శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

- **నియామకం**

బోయినపల్లి: నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) జిల్లా చైర్మన్‌గా మండలంలోని రామన్నపేటకు చెందిన మిట్టపల్లి శ్రీనివాసరెడ్డిని నియమిస్తున్నట్లు రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగ శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షులకు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

- **ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

ముస్తాబాద్: ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బీరయ్య కోరారు. ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో ఎల్‌ఆర్‌ఎస్‌పై అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోనే 700కు పైగా దరఖాస్తులు వచ్చాయని, ప్లాట్ల యజమానులతో మాట్లాడి క్రమబద్ధీకరణకు ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 31లోగా లక్ష్యం చేరుకోవాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై అవగాహన కల్పించి, 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవో రమేశ్, బిక్షపతి, రవి, రాజు తదితరులున్నారు.

- **వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలి**

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 2 కన్స్యూమర్ క్లబ్, అర్థశాస్త్ర, వాణిజ్యశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ వినియోగదారుల వస్తుసేవల కొనుగోలులో మోసపోకుండా జాగ్రత్తపడాలన్నారు. కార్యక్రమంలో కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్, అధ్యాపకులు శకుంతల, కరుణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

- **కాలువ పనులు పూర్తిచేయాలి**

ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న మహిళా రైతులతో కలెక్టరేట్ ముట్టడికి బీజేపీ సిద్ధంగా ఉందని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మాట్లాడారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు ఎల్ఎం6 కెనాల్ అసంపూర్తి పనులు పూర్తిచేయాలన్నారు. రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ ఇల్లంతకుంట, తంగళ్లపల్లి, మండలాల బీజేపీ అధ్యక్షులు భూమల్ల అనిల్‌కుమార్, వెన్నమనేని శ్రీధర్ రావు, జిల్లా మహిళా నాయకులు కొలనూరు ముత్తక్క, జిల్లా నాయకులు ఆసా ని రామలింగారెడ్డి, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

- **విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం**

బోయినపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఎస్‌వో లింగవ్వ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

- **ఉచిత పశువైద్య శిబిరం**

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్లలో శనివారం సిరిసిల్ల అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు ఉచితంగా టీకాలువేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు పొన్నాల పర్శరాములు, అరెపల్లి బాలు, నాయకులు ప్రవీణ్ జే టోని, వెలుముల తిరుపతి రెడ్డి, మునిగెల రాజు, భరత్ గౌడ్, పశువైద్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్య



కోనరావుపేట: ఏఐ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న శైలజ, ఎంఈవో



ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో ఏఐ బోధనను ప్రారంభిస్తున్న అధికారులు

వేములవాడఅర్బన్/ఎల్లారెడ్డిపేట: వేములవాడ మండలం అనుపురం, ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామాల్లోని స్కూళ్లలో శనివారం ఏఐ విద్యాబోధనను ప్రారంభించారు. దుమాల మండల ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ తరగతులను ప్రారంభించారు. వేములవాడ ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, ఎంఈవో బన్నాజీ మాట్లాడుతూ ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) బోధన ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేలా ఉపయోగపడుతుందన్నారు. చదువులో వెనుకబడిన ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధించడంలో ఈ విధానం తోడ్పడుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు విఠల్, హన్మాండ్లు, కుమారస్వామి, ఉపాధ్యాయులు శంకరయ్య, రవీందర్, రమేశ్, పల్లవి, నీరజ, వెంకటరామ్‌రెడ్డి, శ్రీకాంత్, సౌజన్య, రాజు, మల్లికార్జున్, భాస్కర్, లాస్య పాల్గొన్నారు.

సిరిసిల్లఎడ్యుకేషన్: మున్సిపల్.పరిధిలోని చంద్రపేట ఎంపీపీఎస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, సెక్టోరియల్ ఆఫీసర్ సతీశ్, మండల విద్యాధికారి దూస రఘుపతి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయకరాలు శారద, ప్రధానోపాధ్యాయులు పద్మజ, శ్రీనివాస్, సీఆర్పీ రవి కిరణ్, కార్యక్రమాన్ని ప్రారంభించారు

కోనరావుపేట: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏఐపై శిక్షణ ఇప్పించాలని జిల్లా ఏఎంవో వెల్ది శైలజ అన్నారు. పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల కోనరావుపేటలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సైన్స్ ల్యాబ్‌ను మండల విద్యాధికారి మురళి నాయక్‌తో కలిసి ప్రారంభించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆడెపు రాజేశం, ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కాసర్ల వసంత, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య అందిస్తున్నట్లు మండల విద్యాధికారి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని చీకోడు ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు రాములు, ప్రత్యేకాధికారి కొటగిరి వెంకన్న, పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు (ఏఐ) కృత్రిమ మేధ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, ఎంపీడీవో అబ్దుల్ వాజీద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయలక్ష్మి, సెస్ డైరెక్టర్ మల్లేశం, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సిరిసిల్ల టౌన్ : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీపై అబద్దాలు ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని విమర్శించారు. అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేయడం సరికాదన్నారు. ఇక్కడ డీసీసీ కార్యదర్శి కొండం రాజిరెడ్డి, గుండెల్లి శ్రీనివాస్, ఉచ్చిడి బాల్‌రెడ్డి, తలారి నర్సింలు, రంజాని నరేశ్, భాను, సత్తయ్య, రమేశ్, శ్రీనివాస్, అంజనేయులు, దశరథం, మహేందర్, నయిం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. పండుగ పూట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం అవివేకమన్నారు. జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్, బుచ్చాగౌడ్, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, రాజయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



కాలువను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. శనివారం రంగనాయక సాగర్ ద్వారా సాగునీరందించే ఎల్‌ఎం-4, ఎల్‌ఎం-5 కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లెల్ల చెరువులోకి వచ్చే సాగునీరు దాచారం మీదుగా చిన్నలింగాపూర్ పరిసర గ్రామాలకు కాలువల ద్వారా వస్తుందన్నారు. అంతకముందు మండలకేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు అరెపల్లి బాలు, పొన్నాల పర్శరాములు, ఎటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ప్రశాంత్, మోర లక్ష్మీరాజం, రాము, ఎండీ.ఇక్బాల్, పెద్దూరి తిరుపతి, బాలసాని శ్రీనివాస్, లింగారెడ్డి, భరత్, కిషన్, కరుణాకర్ గౌడ్, పరశురాం, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువనీటిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నీటిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి: మండలంలోని తడగొండ, కోరెం, మల్కాపూర్, అనంతపల్లి గ్రామాల్లో పంటలకు నీరందించేందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొండాపూర్ మైసమ్మ చెరువు నుంచి నీరు విడుదల చేయించారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి తెలిపారు. శనివారం కాలువ ద్వారా విడుదల అవుతున్న నీటిని నాయకులతో కలిసి పరిశీలించారు. మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, ఎండీ.హుస్సేన్, సింగరి కేశవరెడ్డి, ముదాం శ్రీనివాస్, అమిరిషెట్టి భూంరెడ్డి, ఎండీ. నజీర్, ఎండీ.రఫీ తదితరులు ఉన్నారు.

- **పంటల పరిశీలన**

బోయినపల్లి: మండలంలోని కోరెం రైతుల పంటలను ఎంఏవో కే.ప్రణీత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల యాసంగి సీజన్ వరి పంట పొలాల్లో అగ్గితెగులు, ఆకుపై గోధుమరంగు తెగులు లక్షణాలు గమనించి వాటి నివారణ పద్ధతులు, పిచికారీపై వివరించారు. ఏఈవో లక్ష్మణ్ రైతులు ఉన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్



చందుర్తి: లింగంపేట ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పలు రకాల వంటకాలను వండి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పి. జయశీల, ఉపాధ్యాయులు కొమ్ముల జనార్దన్‌రెడ్డి, తిరుపతి, సుధారాణి, లావణ్య, స్వరూపరాణి, లింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌కు చెందిన దుంపెన స్రవంతి బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమితులు కాగా పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.